మహిళా రక్షణకు అధిక ప్రాధాన్యం

• ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

షీ టీమ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ రూరల్, ఆగస్టు 29: మహిళల రక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని, అందుకోసం షీటీమ్స్ కార్యాలయాన్ని కోదాడలో ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి తెలిపారు. పట్టణంలోని కోదాడ రూరల్ పోలీస్‌స్టేషన్ ఆవరణ ఏర్పాటు చేసిన షీటీమ్ కార్యాలయాన్ని ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలపై దాడులు, వేధింపులు చోటు చేసుకుంటే వెంటనే సెల్ 8712686056 నంబర్‌కు, లేదా డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సీఐలు రజితారెడ్డి, రాము, చరమందరాజు, రామకృష్ణారెడ్డి, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

బోనమెత్తిన ఎమ్మెల్యే

మండలంలోని గుడిబండ గ్రామంలో నిర్వహించిన బోనాల పండుగలో ఎమ్మెల్యే పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోనమెత్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

మోతె : మండలంలోని సిరికొండ జడ్పీహెచ్‌ఎస్‌లో పేద విద్యార్థులకు కంప్యూటర్‌పై అవగాహన కల్పించేందుకు ఉరువేదా ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే పద్మావతీరెడ్డి ప్రారంభించారు. అనంతరం కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మాజీ ఉపసర్పంచ్ బొర్రా మధుసూదన్ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముప్పాని ఆశ, మాజీ జడ్పీటీసీ పందిల్లపల్లి పుల్లారావు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపీటీ గోపాలరావు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

• జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి అప్పారావు

సామాజిక తనిఖీ సభలో పాల్గొన్న అధికారులు

కోదాడ రూరల్, ఆగస్టు 29: ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, ఉపాధి సిబ్బంది క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి. అప్పారావు, అడిషనల్ అధికారి శిరీష ఆదేశించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదికలో వారు పాల్గొని మాట్లాడారు. కొన్ని గ్రామాల్లో ఒకే పనిని నాలుగు సార్లు చేసినట్లు రికార్డు చేశారని తనిఖీ అధికారులు తెలిపారు. పనుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారికి రూ. 29,500 జరిమానా, రూ. 49,164 రికవరీ చేయాలని అధికారులు ఆదేశించారు. ఎంపీడీఓ వి.రాంచదర్‌రావు, ఎంపీఓ పాండురంగన్న, ఏపీఓ లింగారెడ్డి, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రుణమాఫీ పొందని రైతుల వివరాలు ఇవ్వాలి

• ఏడీఏ ఎల్లయ్య

రైతుల నుంచి ధ్రువపత్రాలు స్వీకరిస్తున్న ఏడీఏ ఎల్లయ్య

అనంతగిరి, ఆగస్టు 29: రుణమాఫీ పొందని రైతులు తమ కుటుంబ వివరాలను వ్యవసాయాధికారులకు ఇవ్వాలని ఏడీఏ ఎల్లయ్య సూచించారు. గురువారం మండలంలోని త్రిపురవరంలో రుణమాఫీ పొందని రైతుల వివరాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేషన్ కార్డులు లేక రుణమాఫీ పొందని రైతులు కుటుంబ ధ్రువీకరణ పత్రాన్ని వ్యవసాయ అధికారులకు ఇచ్చి గ్రూప్ మ్యాపింగ్ చేసుకోవాలన్నారు. గ్రామాల వారీగా వివరాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఓ అందే సతీశ్, ఏఈఓ అన్వేశ్, రైతులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1న ట్రాన్స్‌పోర్టు కార్మికుల జిల్లా సదస్సు

మాట్లాడుతున్న ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి రాంబాబు

బొడ్రాయిబజార్, ఆగస్టు 29 :జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 1న నిర్వహించే ట్రాన్స్ పోర్టు కార్మికుల జిల్లా సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎం.రాంబాబు పిలుపు నిచ్చారు. గురువారం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన యూనియన్ ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్ వాహనాల డ్రైవర్లకు భద్రత లేకుండా పోయిందని, ప్రమాదాలు జరిగినప్పుడు వారి కుటుంబాలు రోడ్డు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం నాయకులు బి.డేవిడ్, కిశోర్‌కుమార్, వెంకన్న, నరసింహారావు, ఆనంద్, సత్యం, పరశురాం, లింగయ్య, సతీశ్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న కేఆర్‌ఆర్ కళాశాల అధ్యాపకులు, విశ్రాంత అధ్యాపకుడు వెంకటేశ్వర్లు

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT- KODAD, SURYAPET DIST.,
IA No. 138 of 2024
IN
OS NO. 86 OF 2024
Between:-
V.R. Shivaprasad ...Petitioner/Plaintiff
AND
T. Ramakrishna (Died) &others
... Respondents/Defendants
To
1. M/s. Krishana Priya Bio-Pharmacy Pvt. Ltd. Rep.by its M.D. T. Rama Krishna (died) Rep. by his Lr.s (1) T. Kusumakumari W/o. Late Ramakrishna, aged about 50 years, Occ: Household, (2) T. Krishna kumari D/o. Late Ramakrishna, Minor, both are R/o. Nagarjuna Complex, RTC Bus stand, Kodad, Kodad Mandal, Suryapet Dist.,
2. M/S. R.L. Engineering Pvt. Ltd. Rep.by its M.D. T. Rama Krishna (died) Rep. by his Lr.s (1) T. Kusumakumari, W/o. Late Ramakrishna, aged about 50 years, Occ: Household, (2) T. Krishna kumari, D/o. Late Ramakrishna, Minor, (wife and daughter) both are R/o.Nagarjuna Complex, RTC Bus stand, Kodad, Kodad Mandal, Suryapet Dist.,
Please take notice that the above petitioner/plaintiff filed the above IA No. 138 of 2024 for to implead you as proposed defendant No. 11 & 12 in the above suit and the above IA has posted on 03-10-2024 for your appearance. And the Hon'ble court directed both of you to appear before the court on 03-10-2024 at-10:30 am personally or through pleader by way of substitute service of summons of publication. Failing which the matter will be decided as per law.
// BY THE ORDER OF THE COURT //
M/s. SK. MASTAN VALI,
S. NAGARAJU,
ADVOCATES,
MOHAN NAGAR, KOTHAPET, HYDERABAD,
CELL: 9866863971.
COUNSEL FOR PETITIONER/PLAINTIFF

మానవీయ విలువలతో ఉన్నత శిఖరాలకు ఎదుగాలి

• విశ్రాంత అధ్యాపకుడు శ్రీరామకవచం వెంకటేశ్వర్లు

కోదాడ, ఆగస్టు 29 : మానవీయ విలువలతో ఉన్నత శిఖరాలకు ఎదుగాలని విశ్రాంత అధ్యాపకుడు శ్రీరామకవచం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కేఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫౌండేషన్ డే, తెలుగు భాషా దినోత్సవాన్ని కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేఆర్‌ఆర్ కళాశాలలో చదువుకున్న వేలాదిమంది విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో స్థిరపడి సమాజానికి సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చందా అప్పారావు, అధ్యాపకులు శర్మ, సైదులు, సత్యవాణి, నిర్మలాకుమారి, శ్రీదేవి, ఫ్రాన్సిస్ రాజు, రఫీ, సైదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

• కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అధికారులు

సూర్యాపేట, ఆగస్టు 29 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల నుంచి రాగానే మైదానం బాట పట్టాలన్నారు. ఆటలతో శారీరకంగా, మానసికంగా ధృడంగా తయారవుతారన్నారు. ప్రస్తుతం చిన్నారులు క్రీడలపట్ల ఆసక్తి చూపడం లేదని, తల్లిదండ్రులు పాఠశాల స్థాయిలోనే తమ పిల్లలను వారికి నచ్చిన క్రీడలో ప్రావీణ్యం పొందేలాగా ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, జిల్లా యువజన, క్రీడల అధికారి రామచంద్రరావు, డీఈఓ అశోక్, సంక్షేమ అధికాకారులు శంకర్, లత, జగదీశ్వర్‌రెడ్డి, దున్న శ్యాం పాల్గొన్నారు.

తప్పులేని ఓటరు జాబితా రూపొందించాలి

కోదాడ : గ్రామ పంచాయతీల్లో ఓటరు నమోదు చేపట్టి, తప్పులేని ఓటరు జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం చిలుకూరు తాసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రజాపాలన, ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఆయన వెంట డిప్యూటీ తాసీల్దార్ కరుణశ్రీ సిబ్బంది ఉన్నారు.

సక్కుబాయమ్మకు మృతికి సంతాప సూచికగా మౌనం పాటిస్తున్న నాయకులు

దొడ్డా సక్కుబాయమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

కోదాడ, ఆగస్టు 29 : స్వాతంత్ర్య సమర యోధుడు దొడ్డా నారాయణరావు భార్య దొడ్డా సక్కుబాయమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం చిలుకూరులో జరిగిన సక్కుబాయమ్మ సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి దొడ్డా కుటుంబం చేసిన కృషి మరువలేనిదన్నారు. అనంతరం సక్కుబాయమ్మ చిత్రపటానికి కూనంనేనితో పాటు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావేళ్ల నాగేశ్వరరావు, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, బాగం హేమంతరావు, పార్టీ జిల్లా కార్యదర్శులు పోటు ప్రసాద్, బెజవాడ వెంకటేశ్వర్లు, నెల్లికంటి సత్యం, సీపీఎం నాయకులు ముల్కలపల్లి రాములు, వక్కవంతుల ప్రభాకర్, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, సీపీఐతో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

• ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం సభ్యులు

నేరేడుచర్ల(గరిడేపల్లి), ఆగస్టు 29 : మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, దౌర్జన్యాలను అరికట్టాలని ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మేకల రాజేశ్వరి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని వెలిదండలో పీఓడబ్ల్యూ రాష్ట్ర 7వ మహాసభల వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 31న హైదారబాద్‌లో జరిగే సంఘం రాష్ట్ర మహాసభలతో పాటు సెప్టెంబర్ 1, 2 తేదీల్లో జరిగే ప్రతినిధుల సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు వల్లపుదాసు సంతోష, సభ్యులు సువార్త లక్ష్మి, రేణుక, మల్లమ్మ, వెంకటమ్మ, నరసమ్మ, నాంచారమ్మ, చుక్కమ్మ పాల్గొన్నారు.

పెంచికల్‌దిన్నెలో బోనాల సంబురం

బోనాలతో ముత్యాలమ్మ గుడికి వెళ్తున్న భక్తులు

నేరేడుచర్ల, ఆగస్టు 29 : మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామంలో గురువారం బోనాల పండుగను ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ముత్యాలమ్మ గుడి వద్దకు తరలివచ్చి గ్రామ దేవతకు నైవేద్యం సమర్పించారు. గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

కాపుగల్లులో..

కోదాడ రూరల్ : మండలంలోని కాపుగల్లు గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా గురువారం బోనాల పండుగను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాసాని శ్రీనివాస్, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

నేడు మఠంపల్లి మండలంలో మంత్రి ఉత్తమ్ పర్యటన

మఠంపల్లి, ఆగస్టు 29 : మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసేందుకు శుక్రవారం భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రానున్నట్లు తాసీల్దార్ మంగా రాథోడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.80 కోట్లతో చేపట్టనున్న హుజూర్‌నగర్ నుంచి మట్టపల్లి వరకు 25కి.మీ రోడ్డు విస్తరణ పనులు, చౌటపల్లి నుంచి మేళ్లచెరువు వరకు, మఠంపల్లి నుంచి జాన్‌పహాడ్ వరకు రూ.10 కోట్లతో చేపట్టనున్న ఆర్ అండ్ బీ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు.

చింతలపాలెంలో..

చింతలపాలెం : మండలంలోని తాసీల్దార్, మండల పరిషత్, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం కిష్టాపురం వద్ద రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

మఠంపల్లి/చింతలపాలెం : మఠంపల్లి, చింతలపాలెం మండలాల్లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాట్లను గురువారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పరిశీలించారు. హెలిప్యాడ్, మంత్రి ప్రారంభించనున్న శిలాఫలకాలను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం స్థానిక పీహెచ్‌సీని పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీఓ శ్రీనివాసులు, తాసీల్దార్ సురేందర్‌రెడ్డి, రెవెన్యూ, ఆర్ అండ్ బీ అధిరారులు ఉన్నారు.

కోదాడ కోర్టుకు తీసుకొచ్చిన విచారణ ఖైదీ పరారీ

కోదాడ రూరల్, ఆగస్టు29: కోదాడ కోర్టుకు తీసుకొచ్చిన విచారణ ఖైదీ పారిపోయినట్లు తెలిసింది. దొంగతనం కేసులో నిందితుడు మామిడి గోపీని గురువారం ఏఆర్ పోలీసులు ఖమ్మం జైలు నుంచి కోదాడ కోర్టుకు తీసుకొచ్చారు. కోర్టులో హాజరు కావాల్సిన సమయంలో దొంగ పారిపోయిన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయమై పట్టణ పోలీసులను సంప్రదించగా తమకు ఫిర్యాదు అందలేదని తెలిపారు.

పిల్లలమర్రిని సందర్శించిన వ్యవసాయ విద్యార్థులు


రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ విద్యార్థులు

సూర్యాపేట రూరల్, ఆగస్టు 29 : గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా ఐటీఎం యూనివర్సిటీ మధ్యప్రదేశ్, ఎంటీయూ యూనివర్సిటీ ఉత్తర ప్రదేశ్‌కు చెందిన బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు గురువారం మండలంలోని పల్లలమర్రి గ్రామాన్ని సందర్శించినట్లు కేవీకే గడ్డిపల్లి ప్రోగ్రాం అసిస్టెంట్ ఆకుల నరేశ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సు కార్యక్రమంలో గ్రామీణ పటం ద్వారా మౌలిక సదుపాయాలు, వసతులు, వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థులు యాకూబ్, సాయి, హరిశ్, నితిన్, తరుణ్, శరత్, వెంకటేశ్వర్‌రావు, సుజన్ పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1న ఉమ్మడి జిల్లా స్థాయి చెస్ పోటీలు

బొడ్రాయిబజార్, ఆగస్టు 29 : వచ్చేనెల 1న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 9, 11, 15 బాల బాలికల చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గండూరి కృపాకర్, ఎల్.సతీశ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారిని హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు ఎల్.సతీశ్‌కుమార్ సెల్ : 9394753343ను సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు జెర్సీల పంపిణీ

మోతె, ఆగస్టు 29 : మండలంలోని తుమ్మగూడెం గ్రామ జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు గురువారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన ఎం. శ్రావణ్‌రెడ్డి రూ.20 వేల విలువైన క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. పీడీ నాగేశ్వరరావు శ్రావణ్‌రెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కృష్ణానది పరీవాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఇన్‌చార్జి తాసీల్దార్ కమలాకర్

పాలకవీడు, ఆగస్టు 29 : నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున కృష్ణానది పరీవాహక గ్రామాలైన మహంకాళిగూడెం, రావిపహాడ్ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జి తాసీల్దార్ కమలాకర్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. మహంకాళీగూడెం పుష్కరఘాట్ వద్దకు వెళ్లవద్దని, ఎక్కడైనా ప్రమాదం జరిగితే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

ముగిసిన పవిత్రోత్సవాలు

బొడ్రాయిబజార్, ఆగస్టు 29 : జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వరాలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో యాగశాలలో మహ పూర్ణాహుతి నిర్వహించారు. స్వామి వారికి 108 కలశములతో తిరుమంజన స్నపనం అభిషేకం నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని గోవింద నామస్మరణ, భజనలు, కీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ వై.శ్రీనివాస్‌రెడ్డి, ఆండాల్ గోష్టి మహిళా భక్త బృందం పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగు పర్చాలి :ఎంపీడీఓ

నేరేడుచర్ల, ఆగస్టు 29 : గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగు పర్చాలని, ఈ విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం మండలంలోని కందులవారిగూడెం గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం గ్రామ నర్సరీ, అంగన్‌వాడీ కేంద్రం, తాగునీటి ట్యాంక్‌లను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఆయన వెంట గ్రామ ప్రత్యేకాధికారి ఆర్. విజయనిర్మల, గ్రామ కార్యదర్శి తునికిపాటి శివకృష్ణ, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది ఉన్నారు.

సెప్టెంబర్ 5న దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక మహాసభ

బొడ్రాయిబజార్, ఆగస్టు 29 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్ మిర్చియార్డులో సెప్టెంబర్ 5న జరిగే దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక నియోజకవర్గస్థాయి మహాసభను విజయవంతం చేయాలని వేదిక జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి లింగయ్య కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లాలో దివ్యాంగుల హక్కుల పేరుతో ఉన్న సంఘాలన్నీ ఐక్యమవ్వాల్సిన అవసరం ఉందన్నారు. వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు చినపంగి నర్సయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.రామారావు, సత్యం, శ్రీను పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన బడుగుల

మాజీ సీఎం కేసీఆర్‌కు బొకే అందిస్తున్న బడుగుల లింగయ్య యాదవ్

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను గురువారం పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎర్రవల్లిలోని ఆయన నివాసంలో కేసీఆర్‌ను కలిసి బొకే అందించారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యలపై పోరాటాలపై మాజీ సీఎం చర్చించారు.

– సూర్యాపేట, ఆగస్టు 29

సూర్యాపేట తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

సూర్యాపేట రూరల్, ఆగస్టు 29 : అర్హులైన రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ ఆధ్వర్యంలో సూర్యాపేట తాసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక నిబంధనలు విధించడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నిబంధనల పేరుతో లబ్ధిదారుల సంఖ్య కుదింపు చేయడం సరికాదన్నారు, ఇప్పటి వరకు రైతు రుణమాఫీ 40 శాతం కూడా పూర్తి చేయలేదన్నారు. జిల్లాలో లక్షలాది మంది రైతులు అర్హుల జాబితాలో ఉంటే మూడు విడుతల్లో కలిపి సగం మందికి కూడా మాఫీ కాలేదన్నారు. అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న పేద, బడుగు, బలహీన వర్గాల రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసీల్దార్‌కు అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మేకనబోయిన శేఖర్, దండ వెంకట్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు వీరారెడ్డి, శేఖర్‌రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మోహన్‌రెడ్డి, సాయికుమార్, అంజయ్య, లింగయ్య, పుల్లయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ధర్నాలు

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేయాలని కోరుతూ గురువారం సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు నిర్వహించారు. మేళ్లచెరువు, నేరేడుచర్ల, గరిడేపల్లి, హుజూర్‌నగర్, మోతె, నాగారం, మద్దిరాలలో ధర్నా చేసి తాసీల్దార్లకు వినతిపత్రాలు అందించారు.

మండలస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభం

క్రీడలను ప్రారంభిస్తున్న ఎంఈఓ ఛత్రునాయక్

మఠంపల్లి,ఆగస్టు 29 : మండలస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలను గురువారం మండలంలోని మాన్‌ఫోర్ట్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ పానుగోతు ఛత్రునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ –14, 17 బాలురకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సెప్టెంబర్ 15న నియోజకవర్గ స్థాయి క్రీడలకు పంపనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో , బ్రదర్ వినోద్‌రెడ్డి, కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు శేషిరెడ్డి, మౌలానా, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

• బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనుంజయనాయుడు

సమావేశంలో మాట్లాడుతున్న ధనుంజయనాయుడు

నేరేడుచర్ల, ఆగస్టు 29 : చట్టసభల్లో బీసీల రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. గురువారం నేరేడుచర్లలో నిర్వహించిన బీసీ నాయకుల సమావేశంలో మాట్లాడారు. జనాభాలో 12 శాతం ఉన్న ఎస్సీలకు రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించారని, గిరిజనులకు కూడా రాజకీయ రిజర్వేషన్ ఉందని, 56 శాతం ఉన్న బీసీలకు ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని ప్రశ్నించారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య, సమితి నాయకులు సత్యం, వెంకన్న పాల్గొన్నారు.

31న జేవీవీ జిల్లా మహాసభలు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న జనవిజ్ఞాన వేదిక సభ్యులు

సూర్యాపేట అర్బన్, ఆగస్టు 29 : ఈ నెల 31న జిల్లా కేంద్రంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నట్లు వేదిక జిల్లా అధ్యక్షుడు గొళ్లపూడి రమేశ్ బాబు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో మహాసభలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. సభల ద్వారా మూఢనమ్మకాలపై అవగాహన కల్పించడంతో పాటు వారిలో సామాజిక చైతన్యం కల్పించడమే లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు. కార్యక్రమంలో తల్లాడ రామచంద్రయ్య, దయానంద్, మారం నారాయణరెడ్డి, యాదగిరి, సురేశ్‌కుమార్, జానయ్య, గోపయ్య, అనిత పాల్గొన్నారు.

లారీ ఢీకొని బీఫార్మసీ విద్యార్థిని మృతి

నేరేడుచర్ల(గరిడేపల్లి), ఆగస్టు 29 : లారీ ఢీకొని బీ ఫార్మసీ విద్యార్థిని మృతి చెందిన ఘటన గురువారం గరిడేపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామం వద్ద చోటు చేసుకుంది. ఎస్ఐ నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడ మండలం గణపవరం గ్రామానికి చెందిన పిడమర్తి స్రవంతి(23) కోదాడలోని తేజ కళాశాలలో బీ ఫార్మసీ మూడో సంవత్సరం చదువుతూ హాస్టల్‌లో ఉంటున్నది. అదే కళాశాలలో వార్డెన్‌గా పని చేస్తున్న పాలకవీడు మండలం గుడుగుంట్లపాలెం గ్రామానికి చెందిన బంక నాగరాజుతో కలిసి బైక్‌పై మిర్యాలగూడ వైపు వెళ్తున్నారు. అప్పన్నపేట వద్దకు రాగానే మద్యం మత్తులో ఉన్న లారీ డ్రైవర్ బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టాడు. దాంతో స్రవంతికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. నాగరాజుకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. విద్యార్థిని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి ..

చివ్వెంల, ఆగస్టు 29 : ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన చివ్వెంల శివారులో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మోతె మండలం సిరికొండ గ్రామానికి చెందిన బొడపట్ల జానుగౌడ్ (42) బైక్‌పై సూర్యాపేటకు వస్తుండగా చివ్వెంల శివారులోని దీవెన కళాశాల సమీపంలో ట్రాక్టర్ ఢీకొట్టింది. దాంతో తీవ్రంగా గాయపడ్డ జానుగౌడ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.